## గౌరవనీయులైన న్యాయమూర్తి బి. విజయసేన్ రెడ్డి

## క్రిమినల్ పిటిషన్ నెంబరు.1032/2013

**ఉత్తర్వు:**

1860, భారతీయ శిక్షాస్మృతి (ఐపిిసి) మరియు 1961, వరకట్న నిషేధచట్టం (క్లుప్తంగా' పి.డి.యాక్టు') సెక్షన్లు 3 మరియు 4 క్రింద నేరములకు గాను, పిటిషనర్లు– నిందితులు నెం. 1 నుండి 7 లపై అభియోగపత్రం వేయబడిన, III మెట్రోపాలిటన్ మేజి స్ట్రేట్, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి నగర్ కోర్టు నందలి సి.సి.నెం.607/2011లోని చర్యలను రద్దు చేయవలెనని కోరుతూ ప్రస్తుత క్రిమినల్ పిటిషన్ దాఖలు చేయబడినది.

2. ఈ పిటిషన్లో పిటిషనర్లు పలు ఆధారాలను లేవనెత్తారు.రెండవ ప్రతివాది– అసలు ఫిర్యాదీ –భార్య మరియు మొదటి పిటిషనరు–భర్త ఇద్దరూ కలసి, రంగారెడ్డి జిల్లా, న్యాయస్థానంలో పరస్పర విడాకుల కొరకు ఒ.పి.నెం.380/12 దాఖలు చేసినట్లు, అందులోని అన్ని సివిల్ మరియు క్రిమినల్ వివాదములు పరిష్కరించబడినట్లు పిటిషనర్ల ప్రాజ్ఞ న్యాయవాది మిస్టర్ హెచ్ ప్రహ్లాదరెడ్డి తెలియపర్చి నందు వలన ఆ ఆధారములను పరిశీలించవల్సిన అవసరం లేదు.మూడవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ రంగారెడ్డి జిల్లాకు , *చెందిన ప్రస్తుత* క్రిమినల్ కేసు సి.సి.నెం.

607/2011ను ఉపసంహరించుకొనెదనని, పరస్పర విడాకుల పిటిషన్ లో భార్య పేర్కొన్న షరతు నెం.6 వైపునకు ఈ కోర్టు దృష్టికి, విద్యావంతుడైన న్యాయవాది తీసుకు వచ్చినారు.

3. 3. వాస్తవానికి, కక్షిదారుల మధ్య రాజీ కుదిరినట్లు,మరియు సముచిత ఉత్తర్వులు కోర్టు జారీ చేయవలెనని, రెండవ ప్రతివాది తరపు విద్యావంతుడైన న్యాయవాది శ్రీ జి. గురుమూర్తి పేర్కొనెను.

4. 4. 1955, హిందూ వివాహ చట్టం, సెక్షన్ 13-బి క్రింద దాఖలు చేసిన పిటిషన్లో, కొన్ని షరతులు మరియు నిబంధనలపై కక్షిదారులు అంగీకరించారు మరియు కుటుంబ న్యాయస్థానం, రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్, దాని కనుగుణంగా, తేది.17-09-2013న ఒ.పి.నెం.380/2012లో పరస్పర అంగీకారంతో విడాకులు డిక్రీ ఇవ్వబడినది.

ఈ విడాకుల డిక్రీ లో యు.ఎస్. ఆర్.నెం.2831/2020 గా ఉన్న రికార్డు ఈ కేసులో భాగంగా ఉన్నది.

5. ఐ.పి.సి.సెక్షన్ 498-ఎ క్రింద నేరము రాజీపడుటకు వీలైనది.

కానీ, డి.పి.యాక్టు సెక్షన్లు 3 మరియు 4లు రాజీ పదుటకు వీలులేనివి (సెక్షన్ 8(2) డి.పి.యాక్టు). కానీ, ఫిర్యాదీ/బాధితుడు మరియు నిందితుని మధ్య పరిష్కారము కుదిరినప్పుడు రాజీపడుటకు వీలులేని నేరముపై చర్యలు రద్దు చేయుటకు, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ సెక్షన్ 482 క్రింద స్వతసిద్ధ

అధికారమును వినియోగించవచ్చునని, సుప్రీం కోర్టు యొక్క అనేక తీర్పులలో న్యాయబద్ధం గానే పరిష్కరించబడినవి ( గ్యాన్ సింగ్ మరియు స్టేట్ ఆఫ్ పంజాబ్1 మరియు నరేందర్ సింగ్ మరియు స్టేట్ ఆఫ్ పంజాబ్)2

5. అయిననూ,వ్యక్తిగత స్వభావము లేని మరియు సమాజముపై తీవ్రమైన ప్రభావము చూపగలిగినట్టి, హత్య, మానభంగము, దోపిడీ మొదలగు నేరములు మరియు మానసిక క్రూరత్వము స్వభావము కల నేరములను 1988, అవినీతి నిరోధక చట్టం వంటి ప్రత్యేక చట్టాల క్రింద ప్రజా సేవకులు చేసిన నేరాల యొక్క నేరాలను విచారించుటలో సెక్షన్ 482 సిఆర్.పి.సి క్రింద సంక్రమించిన స్వత సిద్ధమైన అధికారమును వినియోగించరాదని సుప్రీం కోర్టు అనేకమైన ప్రామాణిక తీర్పులలో అనేక పర్యాయములు పదే పదే నొక్కిచెప్పెను.

6. అత్యధిక మరియు ప్రాముఖ్యముగా సివిల్ స్వభావము గల ఏ క్రిమినల్ కేసులలో ముఖ్యముగా వాణిజ్య పరమైన లావాదేవీలు లేదా వైవాహిక సంబంధం లేదా కుటుంబ వివాదాలలో కక్షిదారులు చిక్కుకొని వారి మధ్య ఉన్న మొత్తం వివాదాలను పరిష్కరించుకున్నపుడు వాటిని రద్దుచేయవలెను.( పైన పేర్కొన్న నరేందర్ సింగ్ పేరా 29.4 చూడుము)

1.[(2012) 10 ఎస్ సి సి 303]
2.[(2014) 6 ఎస్ సి సి 466]

7. 8. దోషిత్వ నిర్ధారణకు అవకాశముచాలా తక్కువ మరియు అసలు లేదా, మరియు క్రిమినల్ చర్యలు నిందితుడిని తీవ్రమైన బాధకు గురిచేస్తుందా మరియు పక్షపాతానికి గురి చేస్తుందా మరియు క్రిమినల్ కేసులను రద్దు చేయకుండా అతనికి తీవ్ర అన్యాయం జరుగుతుందా అనునది హైకోర్టు పరిశీలించవల్సి యుండును. ( పైన పేర్కొన్న నరేందర్ సింగ్ పేరా 29.5చూడుము)

8. 9. సి.ఆర్.పి.సి. సెక్షన్ 320, లో కోర్టు అనుమతి లేకుండా కొన్ని రాజీపడదగిన నేరములు, మరి కొన్ని కోర్టు అనుమతి తో కొన్ని చేరియున్నవి.పైన గమనించినట్లుగా, కక్షిదారులు రాజీ చేసుకున్న సందర్భములో రాజీ పడదగని నేరములలో కూడా, సి.ఆర్.పి.సి. సెక్షన్ 482 క్రింద, క్రిమినల్ చర్యలు కొట్టివేయుటకు స్వత సిద్ధ అధికారమును వినియోగించవచ్చును.కానీ, ఈ అంశముపై సుప్రీం కోర్టు యొక్క చాలా తీర్పులలో, అవి నిందితుడు మరియు ఫిర్యాది/బాధితుడు, వారి మధ్య కుదిరిన రాజీని కోర్టు ముందుకు ప్రవేశపెట్టిన కేసులకు సంబంధించినవి. అటువంటి రాజీని పరిగణించుచూ, సి.ఆర్.పి.సి. సెక్షన్ 482 క్రింద అధికారమును వినియోగించు చర్యలు కొట్టి వేయబడినవి.

10. కానీ ప్రస్తుత కేసులో, ఉన్న నేరవిచారణకు సంబంధించి, కోర్టు ముందు ఎటువంటి రాజీ ప్రవేశ పెట్టబడలేదు.హిందూ వివాహ చట్టం సెక్షన్ 13–బి క్రింద పరస్పర విడాకుల కొరకు, వేసిన పిటిషన్లో పార్టీల మధ్య రాజీ ఉన్నది. రంగారెడ్డి జిల్లా, ఎల్.బి.నగర్, కుటుంబ న్యాయస్థానంలో

వేసిన ఒ.పి. నెం.380/2012లో ఉమ్మడి దరఖాస్తు యొక్క షరతులను బట్టి పార్టీల మధ్య సివిల్ మరియు క్రిమినల్ కేసులు పెండింగ్లో ఉన్నట్లుగా, తెలియచున్నది. క్లాజు నెం.6 క్రింద 3వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్, రంగారెడ్డి, జిల్లా కోర్టులో, పిటిషనర్ నెం.2 మరియు అతని కుటుంబ సభ్యులుపై ఐపిిసి. సెక్షన్ 498–ఎ క్రింద, మరియు డి.పి.యాక్టు లోని సెక్షన్లు 3 మరియు 4 క్రింద, సి.సి.నెం.607/2011 *మరియు సెక్షన్ 120 (బి) మరియు 420 క్రింద సి.ఆర్.నెం.541/2011గా వేసిన రెండు క్రిమినల్ కేసులను, గృహ హింస చట్టం క్రింద రంగారెడ్డి జిల్లా రెండవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో వేసిన ఇంకొక కేసు డి.వి.సి.నెం.10/2013, ఎల్.బి.నగర్, రంగారెడ్డిజిల్లా, కుటుంబ న్యాయస్థానంలో వేసిన ఎం.సి.నెం.45/2012లను తప్పుడు సలహా పై పొరపాటుగా వేయుట చేత భార్య క్రిమినల్ కేసులను ఉపసంహరించుకుంటున్నట్లుగా, అంగీకరించబడినది.ప్రతివాది నెం.2/భార్య కేసులను ఉపసంహరించుకున్నట్లు చెప్పబడినప్పటికీ, అది ముద్రణలో పొరపాటుగా కంపించుచున్నది.కక్షిదారులు కేసులను ఉపసంహరించుకున్నట్లుగా భావించవల్సి ఉండును.ఈ కోర్టుకు డి.వి.సి. నెం.10/2013, ఎం.సి.నెం.45/2012 మరియు సి.ఆర్.నెం.541/2011లతో సంబంధము* లేదు.ప్రస్తుత కేసులో అంశముగా ఉన్న సి.సి.నెం.607/2011 తో మాత్రమే సంబంధము కలిగి ఉంది.

11. **హిందూ వివాహ చట్టం సెక్షన్ 13–బి క్రింద** పరస్పర అంగీకారముతో కక్షిదారులు రాజీకుదుర్చుకొనుట ద్వారా, వివాహం రద్దు చేసుకున్న వాస్తవమును పరగణించుచూ, ఐపిసి సెక్షన్లు

489-ఎ, 323 మరియు 506, మరియు డి.పి.యాక్టు సెక్షన్లు 3 మరియు 4 క్రింద నేరములపై వచ్చిన క్రిమినల్ చర్యలను, రుచి అగర్వాల్ మరియు అమిత్ కుమార్ అగర్వాల్3లో సుప్రీం కోర్టు కొట్టివేసినది.కక్షిదారులు వేసిన రాజీని అనుసరించి, రాజీలోని షరతులను పాక్షికంగా నెరవేర్చుటపై, ఫిర్యాది/భార్య సిఆర్పిసి సెక్షన్ 125 క్రింద వేసిన భరణము కేసును ఉపసంహరించుకొనెను, కానీ సుప్రీం కోర్టుకు వచ్చిన అప్పీలులోని ఫిర్యాదును ఆమె ఉపసంహరించుకొనలేదు. (ఐపిసి సెక్షన్ 498-ఎ) బలవంతముపై రాజీ పత్రమును వేసినట్లుగా చర్య యొక్క వాదనను సుప్రీం కోర్టు గమనించినది, మరియు పరస్పర అంగీకారముతో వివాహము విడాకులతో ముగిసిందని, మరియు స్త్రీ ధన వస్తువులను, ఏక మొత్తంగా భరణమును భార్యకు అందచేయుటతో రాజీలోని భాధ్యతను నిర్వర్తించుటతో భర్త తన భాధ్యతను నిర్వర్తించెనను దృష్టితో, అట్టి వాదనను త్రిప్పి కొట్టేను. క్రిమినల్ చర్యలు కొనసాగించడం, కోర్టు వ్యవహారమును దుర్వినియోగము చేయడమే అవుతుందని పరిశీలించి, సుప్రీం కోర్టు క్రిమినల్ చర్యలను కొట్టి వేసినది.

12. కుటుంబ న్యాయస్థానమున ఒ.పి.నెం.380/2012లో పరస్పర విడాకుల దరఖస్తూ క్రింద పార్టీలు రాజీ కుదుర్చుకున్న కారణాల రీత్యా మాత్రమే కాకుండా, వివాహేతర సంబంధము నుండి వివాదాలు వచ్చిన కారణముగా, పైన పేర్కొన్న సుప్రీం కోర్టు యొక్క తీర్పును అనుసరించుచూ, క్రిమినల్ చర్యలు కొట్టివేయుటకు అర్హమైనవని ఈ కోర్టు అభిప్రాయపడింది.

13. డి.పి. యాక్టు, సెక్షన్లు 3 మరియు 4 క్రింద నేరములు, **సమాజాన్ని వ్యతిరేకించే నేరములనియు మరియు స్వభావ రీత్యా వ్యక్తిగతము కావనియు; మరియు అటువంటి నేరములు**

**సమాజముపై తీవ్ర ప్రభావమును** చూపుననియు; కక్షిదారులు రాజీకి వచ్చి నప్పటికీ, క్రిమినల్ చర్యలను కొట్టివేయుటకు అది ఆధారము కాజాలదని, అరుణ్ సింగ్ మరియు ఇతరులు వర్సెస్ తన సెక్రటరీ ద్వారా స్టేట్ ఆఫ్ ఉత్తర ప్రదేశ్ మరియు ఇంకొకరు, అను కేసులో సుప్రీం కోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పులో, తీర్పు నిచ్చినది. అరుణ్ సింగ్ కేసు (పైన 4వ )లోని గౌరవ సుప్రీం కోర్టు యొక్క ముఖ్యమైన పరిశీలనలలోని పేరా క్రింది విధంగా ఉదహరించబడినది:

14. " నరిందర్ సింగ్ మరియు స్టేట్ ఆఫ్ పంజాబ్ అను వేరొక తీర్పులో, సమాజానికి వ్యతిరేక నేరముల విషయంలో నేరస్తుని శిక్షించుట ఒక విధి అని పరిశీలించబడినది. అటువంటి నేరమును చేయుట నుండి ఇతరులను నిరోధించునదిగా ఉండుటకు,సమాజ ప్రయోజనాల దృష్ట్యా అటువంటి నేరస్తుని శిక్షింపవలెను, అందువలన, నేరస్తునికి మరియు బాధితునికి మధ్య రాజీ కుదిరినప్పటికి అది నిలువదు.మరో ప్రక్క, నేర నిరోధక సిద్ధాంతం కన్నా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వవల్సిన సరిదిద్దుటను లక్ష్యముగా గల విభాగం క్రిందికి వచ్చు నేరములు ఉండవచ్చును.అటువంటి కేసులలో పార్టీల మధ్య రాజీ, వారిమధ్య సత్ సంబంధాలకు దారి తీయనని, మరియు అదే పనిగా బాధించు వ్యక్తిగత వివాదములు పరిష్కరించబడునని కోర్టు అభిప్రాయ పడవచ్చునని, అందువలన సిఆర్పిసి సెక్షన్ 482 క్రింద, చర్యలు లేక ఫిర్యాదు లేక ఎఫ్ఐఆర్, ఏదైతే దానిని కొట్టి వేయుటకు కోర్టు అధికారమును వినియోగించవచ్చును.

---

[4] (2020) 3 సుప్రీంకోర్టు కేసులు 736

15. నిర్ధారించబడియున్నపై సిద్ధాంతములను దృష్టిలో ఉంచుకుని, అప్పీలుదారులు ఆరోపించబడిన అభియోగములు, వాస్తవంగా సమాజానికి వ్యతిరేకంగా చేయబడిన నేరములని, స్వభావ రీత్యా వ్యక్తిగత నేరాలకు చెందినవి కావని మా అభిప్రాయము.ఇటువంటి నేరాలు సమాజంపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. మరియు అట్టి కేసుల విచారణ కొనసాగింపు అట్టి నేరస్తులను శిక్షించుటలో గల ప్రజా ప్రయోజనాల ప్రభావంపై తీవ్రమైన ప్రభావం కలిగి యుండును. అట్టి నేరము వాణిజ్య పరమైన లేక ఆర్థికపరమైన లేక వ్యాపార పరమైన భాగస్వామ్యము లేదా అటువంటి ఏ లావాదేవీలకు సంబంధించిన లేదా ఎటువంటి సివిల్ స్వభావము కలిగిన వివాదము నుండి ఉత్పన్నమైనది కాదు.అటువంటి కేసులలో,ఒకవేళ ఫిర్యాదుదారునికి మరియు నిందితుల మధ్య ఒప్పందము కుదిరినప్పటికి, అది ఎఫ్. ఐ. ఆర్. లేదా ఛార్జిషీట్ ను కొట్టివేయుటకు సరియైన ప్రాతిపదిక కానేరవు.

14. అరుణ్ సింగ్ కు చెందిన కేసులో (పైన నాల్గవ), పోలీసు ఆఫీసర్ సమక్షంలో రాజీ కుదిరినట్లు చెప్పబడిన విషయానికి సంబంధించినది సుప్రీం కోర్టు ముందున్న అంశము మరియు కోర్టు సమక్షంలో రాజీపడిన దానికి సంబంధించినది కాదు.పోలీసుల ముందు రాజీ అను దృష్టిలో, సిఆర్పి సి సెక్షన్ 156(3) క్రింద అప్పీలుదారులు దాఖలు చేసిన ఫిర్యాదుకు వత్తిడి చేయలేదను అప్పీలుదారుల న్యాయవాది వాదనను గౌరవ సుప్రీం కోర్టు రికార్డు చేసినది. ( అరుణ్ సింగ్ కేసు పేరా 4.)

15. ప్రస్తుత కేసులో, రెండవ ప్రతివాది/అసలు *ఫిర్యాది, ఆమె* వేసిన అన్నీ సివిల్ మరియు క్రిమినల్ కేసులను ఉపసంహరించుకొనుటకు అంగీకరించెను; తప్పుడు సలహాపై క్రిమినల్ కేసులు వేసినట్లు, ఇంకనూ ఆమె పేర్కొనెను; పిటిషనర్ నెం.2 (ప్రస్తుత మొదటి పిటిషనరు) నుండి ఏవిధమైన నష్ట

పరిహారము గాని మరియు ఉపశమనము కొరకు కోరుట లేదు. డి.పి. చట్టం సెక్షన్ 3 మరియు 4 క్రింద నేరములకు సంబంధించు ఆరోపణలు నిరాధారమైనది. ఏ విధంగానూ అభియోగ పత్రములోని విషయాల్ని చూసినట్లయితే అవి అస్పష్టమైనవి మరియు అనేక ప్రయోజనములు కల్గినవి. ఈ పరిస్థితులలో, పిటిషనర్లకు వ్యతిరకంగా, నేర చర్యలు కొనసాగించుట, న్యాయ ప్రక్రియకు తీవ్ర దుర్వినియోగముగా ఉండును. మరియు న్యాయ చర్యలు కొట్టి వేసినట్లయితే న్యాయము అందరికీ జరిగినట్లు అగును.

అప్రకారంగా ఎల్.బి.నగర్ వద్ద, రంగారెడ్డి జిల్లా, మూడవ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టు నందలి, పిటిషనర్లు/ నిందితులు ఏ-1 నుండి ఏ-7 పై సి.సి.నెం. 607/2011లోని క్రిమినల్ చర్యలును కొట్టివేస్తూ, క్రిమినల్ పిటిషన్ అనుకూలంగా పరిష్కరించబడినది.పెండింగ్ లో ఉన్న ఇతర దరఖాస్తులు ఏదైనా ఉంటే అవి ముగించబడినవి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _ _

బి. విజయసేన్ రెడ్డి, న్యాయమూర్తి.

_ _ _ _ _ _ _ _ _ _ _ _

ఫిబ్రవరి 15,2021